## దౌల్తాబాద్ దళిత బహుజన శ్రామిక యూనియన్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

**దౌల్తాబాద్,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని బాలంపేట్,అంతారం గ్రామాల్లో ఆదివారంరోజు దళిత బహుజన శ్రామిక యూనియన్(డిబిఎస్‌యు) ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిబిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహానేతలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,మహాత్మా జ్యోతిరావ్ పూలే సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకెళ్లే లక్ష్యమన్నారు. హక్కుల సాధన కోసం శ్రామికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కమిటీల్లో భాగంగా బాలంపేట్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్.దస్తప్ప,ఉపాధ్యక్షులుగా భ్యగరి ఉశనప్ప,కార్యదర్శిగా హెచ్.అంజమ్మ,ప్రధాన కార్యదర్శిగా భ్యగరి వెంకటప్ప,కోశాధికారిగా బకర్ కృష్ణ,సలహాదారుగా గురం మనూష పాటు పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## బాధిత కుటుంబాలను ఓదార్చిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**కందుకూరు. సెప్టెంబరు 13. (ప్రభాతవార్త):**కందుకూరు మండలంలో ఇటీవల కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించి ఓదార్చారు. బాణాల రాం రెడ్డి ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడి మరణించడం వల్ల ఆ కుటుంబం అనాధగా మిగిలిపోయింది. ఈ సందర్భంగా మంత్రి వారి కుటుంబాన్ని అమర్చి మనోధైర్యాన్ని అందించారు.

సంఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ మహిళ అధ్యక్షురాలు జయమ్మ తండ్రి రామచంద్రయ్య అకాల మరణం చెందగా అ కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా తిమ్మాయపల్లి గ్రామంలో కాకి పరమేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సబిత రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పెద్దలను కోల్పోవడం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటు అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి

### లాల్‌పహాడ్ శ్రీ వేదగిరిగుట్ట నిర్వహణ కమిటీ సభ్యుడు



శ్రీ వేదగిరి దేవాలయ కమిటి సభ్యులకు వంటసామాగ్రి బహుకరిస్తున్న రాజు (రుక్కయ్య)

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరికి ఇతరులకు సేవా చేసే స్వభావం కలిగి ఉండాలని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ శ్రీ వేదగిరిగుట్ట నిర్వహిన కమిటి సభ్యులు అన్నారు. వేదగిరి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన రాజు(రుక్కయ్య) వంట సామాగ్రిని బహుకరించారు. దాదాపు రూ.30వేల విలువ గల వంట సామాగ్రిని అందజేసినట్లు నిర్వహాకులు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పాటునందించిన రాజును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. దేవాలయాన్ని అభివృద్ధి చేయడంలో రాజు కీలకపాత్ర వహిస్తున్నారని వారు పెర్కోన్నారు. ఇలాంటి సేవతత్వం కలిగి ఉండడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మయ్య, తదితరులు ఉన్నారు.

## అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభం



రావిర్యాల గ్రామంలో అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభిస్తున్న చలివేంద్రంపల్లి రాజు

**జిల్లేడు చౌదరిగూడెం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలం లోని రావిర్యాల గ్రామంలో ఆదివారం అంతర్గత మురుగు కాలువ పనులను కాంగ్రెస్ పార్టీ మాజి మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగ ఉంచేందుకు ప్రభుత్వం నిధులు మంజురు చేస్తుందని పెర్కోన్నారు. ప్రభుత్వం నుంచి విడుదల అయిన నిధులను గ్రామస్తులు పూర్తి స్థాయిలో ఖర్చు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలయ్య, ఉప సర్పంచ్ జంగయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ విరన్న. రామకృష్ణ, ఆంజనేయులు, శివ, జగన్, సుధాకర్, మహేందర్, నర్సింహులు, చంద్రయ్య, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో విఘ్నేశ్వరుడి ఆగమన సంబరాలు

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



నందిగామలో వినాయకుని ఆగమనాన్ని స్వాగతిస్తున్న నాయకులు

**నందిగామ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ భజన కోటలో జనసేవ నేత ఆర్ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వర మహారాజుకు శనివారం సాయంత్రం వినాయకుని ఆగమనానికి భక్తజనులు ఘన స్వాగతం పలికారు.దీవి వీడి.. భువికి చేరుకున్న వినాయకుడికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకడం విశేషం. పండగ వాతావరణం లో వినాయకుడు ఆగమనం కావడంతో భక్త జనసంద్రం భాజా భజంత్రీలు, ఆటపాటల మధ్య, టపాకాయలు కాలుస్తూ, ఉల్లాసవంతంగా, ఉత్సాహవంతంగా, భక్తిశ్రద్ధలతో స్వాగతించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, పలువురు ప్రముఖులు హాజరై పూజలు చేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, మాజీ సర్పంచ్ వంకాయల రామన్న,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్ , ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ,నాయకులు సింగిల్ విండో చైర్మన్ కుందారం వెంకట్ రెడ్డి, జె జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లు దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి,చంద్రపాల్ రెడ్డి, అడ్వకేట్ విక్రమ్ శర్మ, రిటైర్డ్ ఎస్ ఐ ప్రబ్బయ్య, ధారలింగం, మాజీ వార్డు సభ్యుడు గంగిశెట్టి చెన్నయ్య, అంతిరెడ్డి గూడ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బు, జిల్లెల్ల శేఖర్ రెడ్డి, ఆర్ రమేష్ రెడ్డి, విజేందర్ రెడ్డి, రాయబాగారి మైపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి,దార శ్రీను, నందిగామ మండల వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు శివగళ్ల సురేష్,వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, అగ్గి మమత సూరి,శివగల్ల ప్రవీణ్, బొమ్మగళ్ళ నర్సింలు, చించేటి లతా శివకుమార్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యువసేన నాయకుడు తుప్పుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పిన మేకగూడ మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి

**నందిగామ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** పాత్రికేయుల మనోభావాలను దెబ్బతీసేలా అసభ్యకర రాతలు రాసి వాట్సాప్ గ్రూపులో పెట్టి వైరల్ చేసిన మేకగూడ మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి స్థానిక నందిగామ పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పారు. ఉద్యమకారుడిగా, ఒక మారు సర్పంచ్‌గా ఈ స్థాయికి ఎదగడానికి రిపోర్టర్లే కారణమన్నారు.

వేరే స్థానికేతర రిపోర్టర్లను ఉద్దేశించి రాసినవే తప్ప ,లోకల్ విలేకరులపై తనకు ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. జరిగిన తప్పిదనానికి తాను బహిరంగ క్షమాపణ చెబుతున్నానని , తనను మన్నించాలని ఆదివారం పోలీస్ స్టేషన్లో విలేకరుల ముందు గోడు వెల్లబోసుకుంటూ విచారం వెలిబుచ్చారు. ఇలాంటి చౌకబారు రాతలకు స్వస్తి పలకక పోతే చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ దేవరాజ్ మాజీ సర్పంచిని మందలించారు.

# విఘ్నాలను తొలగించే గణనాథుడు..

## విశ్వాసానికి, విజ్ఞానానికి, సమైక్యతకు ప్రతీక వినాయక చవితి

**రంగారెడ్డి అర్బన్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:-**భక్తి భావనకు రూపమిస్తే అది గణనాథుడి రూపం. జ్ఞానానికి ప్రతీకగా, విఘ్నాలను తొలగించే దేవుడిగా, శుభకార్యాలకు ఆద్యుడిగా భారతీయుల హృదయాల్లో కొలువైన వినాయకుడు.. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా ఇంటింటా కొలువుదీరుతాడు. చిన్నారుల సందడి నుంచి సామూహిక ఉత్సవాల వరకు.. సంప్రదాయ పూజల నుంచి సామాజిక సేవా కార్యక్రమాల వరకు.. వినాయక చవితి భారతీయ జీవన వైవిధ్యాన్ని ప్రతిబింబించే అద్భుతమైన పర్వదినంగా నిలుస్తోంది.

**పురాణాల్లో ప్రత్యేక స్థానం..**

పురాణ గాథల ప్రకారం పార్వతీదేవి సృష్టించిన బాలుడే గణేశుడు. శివుడితో జరిగిన సంఘటనలో బాలుడి తల నరికివేయబడగా, అనంతరం ఏనుగు తలను అమర్చి శివుడు అతడికి పునర్జీవం ప్రసాదించాడని పురాణాలు చెబుతున్నాయి. గజాననుడు, గణపతి, వినాయకుడు, విఘ్నేశ్వరుడు, లంబోదరుడు వంటి అనేక నామాలతో గణనాథుడిని భక్తులు కొలుస్తారు.ఏ కార్యాన్ని ప్రారంభించే ముందు వినాయకుడిని పూజించడం భారతీయ సంప్రదాయంలో భాగమైంది. అందుకే ఆయనను ప్రథమ పూజితుడుగా భావిస్తారు. వినాయక చవితి రోజున ఇళ్లను శుభ్రం చేసి, పూజా మండపాలను అందంగా అలంకరించి గణనాథుడిని ప్రతిష్ఠిస్తారు. పత్రి, పుష్పాలు, పండ్లు, కుడుములు, ఉండ్రాళ్ల తదితర నైవేద్యాలతో పూజలు నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసి పూజల్లో పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారుతుంది. వినాయక చవితికి ఆధునిక భారత చరిత్రలోనూ విశిష్ట స్థానం ఉంది. మహారాష్ట్రలో లోకమాన్య బాల గంగాధర తిలక్ గణేశోత్సవాలను సామూహిక వేడుకలుగా ప్రోత్సహించారు. బ్రిటిష్ పాలన కాలంలో ప్రజలను ఒకచోట చేర్చి జాతీయ చైతన్యాన్ని పెంపొందించడంలో ఈ ఉత్సవాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ఆ తర్వాత సామూహిక గణేశోత్సవాలు దేశంలోని అనేక ప్రాంతాలకు విస్తరించాయి.

**భక్తితో పాటు సేవా స్ఫూర్తి...**

నేటి గణేశోత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతకు వేదికలుగా మారుతున్నాయి. రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, వైద్య శిబిరాలు, విద్యార్థులకు సహాయం, పారిశుధ్య కార్యక్రమాలు వంటి అనేక సేవా కార్యక్రమాలను ఉత్సవ కమిటీలు నిర్వహిస్తున్నాయి. పండుగను సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ముడిపెట్టడం అభినందనీయ పరిణామం.

**పర్యావరణహిత గణేశోత్సవమే నేటి అవసరం..**

కాలంతో పాటు పండుగ నిర్వహణలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల జలవనరులపై ప్రతికూల ప్రభావం పడకుండా మట్టి విగ్రహాలు, సహజ రంగులతో తయారైన ప్రతిమలను ప్రోత్సహించాలి. కృత్రిమ నిమజ్జన కొలనుల వినియోగం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం వంటి చర్యలు పర్యావరణహిత వేడుకలకు బాటలు వేస్తాయి. వినాయకుడి రూపం మనిషికి ఎన్నో జీవన పాఠాలను అందిస్తుంది. పెద్ద చెవులు ఎక్కువగా వినాలని, చిన్న కళ్ళు ఏకాగ్రతతో చూడాలని, పెద్ద తల విశాలమైన ఆలోచనకు ప్రతీకగా భావిస్తారు. తొండం పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించే సామర్థ్యాన్ని సూచిస్తుందని విశ్వాసం.వినాయక చవితి అంటే కేవలం విగ్రహ ప్రతిష్ఠ, పూజలు, నిమజ్జనం మాత్రమే కాదు. మనలోని అజ్ఞానం, అహంకారం, అసహనం, బాధ్యతారాహిత్యం వంటి విఘ్నాలను తొలగించుకునే సంకల్పం.



మండపాలలో గణనాథులు

భక్తితో పాటు బాధ్యతను, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణను, వ్యక్తిగత ఆనందంతో పాటు సమాజ శ్రేయస్సును కలగలిపే పండుగే వినాయక చవితి.గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి. ప్రతి మనసులో జ్ఞానజ్యోతి వెలగాలి.. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలి.

## పరిగిలో కాళ్లాపూర్ రైతుల రాస్తారోకో

### - రహదారిపై అర్ధరాత్రి వరకు ధర్నా చేసిన బాధితులు - అరెస్ట్ చేసిన పోలీసులు



రోడ్డుపై బైఠాయించిన కాళ్లాపూర్ రైతులు



కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పరిగి,సెప్టెంబరు, 13 ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా అసెంబ్లీలో కాళ్లాపూర్ రైతుల భూములు ఇండస్ట్రియల్ పార్కు కు ఇచ్చేందుకు రైతులు అంగీకరించారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేసారని, పరిగి మండల పరిధిలోని కాడ్లా పూర్ గ్రామ పంచాయతీకి చెందిన రైతులు పరిగి పట్టణంలోని బస్టాండ్ వద్ద నేషనల్ హైవేపై ధర్నాచేసి, శనివారం ఉదయం 11గంటల నుంచి రాత్రి 1 గంటల వరకు రాస్తారోకో నిర్వహించారు. దీంతో పలు వాహనాలు రోడ్డుపై పెద్ద ఎత్తున నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అర్ధరాత్రి 12 గంటలకు అక్రమంగా గ్రామ సర్పంచ్ పులేందర్ తో పాటు రైతులను మహిళలను లెక్కచేయకుండా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఆదివారం కాళ్లాపూర్ రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారిని పరామర్శించేందుకు వెళ్లే క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాళ్లాపూర్ రైతులతో మాట్లాడకుండానే భూములను ఎలా తీసుకుంటారని మండిపడ్డారు.తరతరాలుగా వ్యవసాయాన్ని నమ్ముకుని, తాతల ముత్తాతల నుంచి వ్యవసాయం సాగు చేస్తూ జీవనం గడుపుతున్న మా పేద రైతుల భూములను లాక్కోవడానికి, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మమ్మల్నీ భలి చేయడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. ఒక్క రోజు కూడా గ్రామంలోభూ భాదితులతో గ్రామ సభలుగాని, ఒప్పంద పత్రాలు గాని చేయకుండా సొంత నిర్ణయం ఎలా తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షి గా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కాళ్లాపూర్ రైతులు భూములను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా రని చెప్పడం సిగ్గు చేటుగా ఉందన్నారు. మాకు భూముల నష్టపరిహారం చెల్లించకుండానే, భూము లకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను ప్రకటించకుండానే ఎలా లాక్కోంటారని అవేదన చెందుతున్నారు. కాళ్లాపూర్ భూములపై ఎందుకు అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పారిశ్రామిక వాడకు ఇవ్వమని గతంలో పలు. మార్లు నిరసనలు, ఉద్యమాలు, అమర నిరహార దీక్షలు, రాస్తారోకోలు చేశామన్నారు. ఎమ్మెల్యే వచ్చే వరకు నిరసన చేస్తామని భీష్మించుకుని రోడ్డుపై బైటాయించారు. ఇప్పటికైనా మా భుము లను ఇవ్వమని కచ్చితంగా తేల్చి చెప్పారు. ఈ కార్య క్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కాలాపూర్ రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతా..**

**అక్రమ అరెస్టులతో ఒరిగేది ఏమీ లేదు. మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి..**

కాళ్లాపూర్ రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడతానని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. రైతులను, మహిళ రైతులను లెక్కచేయకుండా అరెస్టు సమంజసం కాదని మండిపడ్డారు. రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా అని విమర్శించారు.రైతుల అంగీకారం లేకుండా, వారి జీవనాధారమైన వ్యవసాయ భూములను పరిశ్రమల కోసం కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ తరపున క్షేత్రస్థాయిలో పోరాడుతామని పేర్కొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ

### - పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అధ్యక్షుడు డాక్టర్ రవీంద్రయాదవ్

**కొడంగల్,సెప్టెంబరు 13ప్రభాతవార్త** వినాయక చౌవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవీంద్రయాదవ్ పిలుపునిచ్చారు.లయన్స్‌క్లబ్ అద్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా




వినాయక ప్రతిమలను అందజేస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు

ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ అద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మట్టి వినాయక ప్రతిమల వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.వినాయక చౌవితి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి డాక్టర్ సాకేత్,కోషాధికారి మురారి వశిష్ట, జాయింట్ సెక్రటరీ భీమరాజ్,లయన్స్‌క్లబ్ సభ్యులు దస్తప్ప,అనంద్‌కుమార్‌లాహోటీ,నందారం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాని పాఠశాల భవనం

# ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవిష్యత్తు



అసంపూర్తిగా పాఠశాల భవనం

**ధారూర్, సెప్టెంబరు 13, ప్రభాత వార్త:** ధారూరు మండల పరిధిలోని నాగారం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్నా పూర్తికాకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు, ప్రాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో ఖిమన ఊరు మన బడిఖి కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలకు రూ. 85 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా 2021లో శిథిలావస్థకు చేరిన పాత భవనాన్ని కూల్చివేసి కొత్త నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే, స్లాబ్ దశ వరకు పనులు జరిగి నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ భవనం పూర్తి నోచుకోలేదు.

**పెండింగ్ బిల్లుల రూపంలో నిలిచిన నిర్మాణం**

ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. తాను సొంతంగా రూ. 21 లక్షలు వెచ్చించి స్లాబ్ వరకు పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు విడుదల కాలేదని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిరక్ష ్యం, నిధుల కొరత కారణంగా భవన నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది.

**ప్రమాదకరంగా ప్రయాణం.. తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య**

పాఠశాల భవనం అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులను తాత్కాలికంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు గదులకు మార్చారు. అయితే, అక్కడికి వెళ్లాలంటే చిన్నారులు కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. దారిలో పెద్ద చెరువు ఉండటం, నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిని దాటాల్సి రావడంతో విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. ఇటీవల నాల్గో తరగతి విద్యార్థి ఒకరు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో తల్లిదండ్రుల్లో భయాందోళనలు పెరిగాయి. ఈ ప్రయాణ భయాల కారణంగా ఒకప్పుడు వందల సంఖ్యలో ఉన్న విద్యార్థుల సంఖ్య కాస్తా నేడు పదుల సంఖ్యకు పడిపోయింది.

**ముఖ్యమంత్రి,స్పీకర్ ప్రాతినిధ్య జిల్లాలోనే ఈ దుస్థితి..**

ముఖ్యమంత్రి, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లా



జడ్పీహెచ్‌ఎస్‌కు వెళ్లే దారిలో పెద్ద చెరువు

పరిధిలోనే ఈ పాఠశాల ఉండటం, కూతవేటు దూరంలోనే సీఎం నియోజకవర్గం ఉన్నప్పటికీ ఈ దుస్థితి నెలకొనడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ కింద మంజూరైన ఈ పనుల గురించి బాధ్యులైన అధికారులను సంప్రదిస్తే కనీస అవగాహన లేకపోవడం అధికారుల చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల తీరుపై గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని.. అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి తమ పిల్లల భయాందోళనలను తొలగించాలని కోరుతున్నారు.



అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

## చేసిన మంచి పనులే చిరస్థాయిగా నిలిచిపోతాయి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డినగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ఎన్ని ఆస్తులు, అంతస్తులు సంపాదించినా మనిషి చేసిన మంచి పనులే సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్‌నగర్‌లోని బీకేగూడలో ఉన్న సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి, వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ సిటిజన్స్‌కు నిర్వహించిన క్యారమ్, చెస్, జనరల్ నాలెడ్జ్ పోటీల్లో విజేతలకు అవార్డులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వయసును లెక్క చేయకుండా సీనియర్ సిటిజన్స్ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. క్రీడా పోటీల్లోనూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ తమ ప్రతిభను చాటుకోవడంతో పాటు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా సీనియర్ సిటిజన్స్‌కు ఉపయోగపడే విధంగా కౌన్సిల్ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షులు పార్థసారథి, మానిక్‌రావు పాటిల్, జేఎస్టీ సాయి, అనంతరెడ్డి, సహదేవ్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్, గులాబ్ సింగ్, భోగి బాలరాజ్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను దూషించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

### సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్

**బేగంపేట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను, మంచి పనులను చేసి ఓర్వలేకే బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు శాసనసభ కార్యకలాపాలను అడ్డుకునేందుకు కుట్రపన్నారని సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్య నాయకుల సమావేశం అనంతరం ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వేదికగా రచించిన వ్యూహంలో భాగంగానే బిఆర్ఎస్ నాయకులు నల్లచొక్కాలతో సభకువచ్చి గందరగోళం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డి అత్యున్నత స్థానంలో ఉన్న స్పీకర్‌ను దూషించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని, అనంతరం ఫామ్‌హౌస్ సమీపంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టడం వారి దళితవ్యతిరేక అహం కారానికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలను తక్షణమే పదవుల నుంచి బర్తరఫ్‌చేయాలని వారి శాసన మండలి సభ్యత్వాన్ని రద్దుచేయాలని దీపక్ జాన్ డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ నేతలపై తక్షణమే కేసులు నమోదు చేయాలని దీపక్ జాన్ ప్రభుత్వాన్ని, పోలీసులను ఆయన కోరారు.

## రాజీవ్‌గాంధీనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆగం రాజుముదిరాజ్

**నిజాంపేట్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీనగర్ రోడ్డు నంబర్-4లో 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజుముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయం ద్వారా డివిజన్‌లోని ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని ఆగం రాజుముదిరాజ్ తెలిపారు. పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కోల్పోతున్న

## పంప్‌హౌజ్, ఆసుపత్రులను నిర్మించాలి : జంపన



కారిడార్ నిర్మాణంలో కోల్పోతున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న ప్రతాప్

**కంటోన్మెంట్, సెప్టెంబరు 12ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి హైవే 44పై హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో పంప్‌హౌజ్, రెడ్‌క్రాస్ ఆసుపత్రి వంటి భవనాలు కోల్పోతున్నాయని, అందుకు ప్రత్యామ్నాయంగా రూ.2.5 లక్షల గ్యాలన్ల సామర్థ్యంతో పంప్ హౌజ్,రెడ్ క్రాస్ ఆసుపత్రిని నిర్మించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. ఆయన ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో కోల్పోతున్న ప్రాంతాల్లో ఆయన పర్యవేక్షించారు. ప్లే గ్రౌండ్‌లో నిర్మించిన జిమ్ రెజ్లింగ్, కంప్యూటర్ ట్రైనింగ్‌గది వంటివి రోడ్డు విస్తరణలో పోతున్నాయని, అదేవిధంగా ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న మహనీయుల విగ్రహాలు పోయేఅవకాశాలున్నాయని, వాటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు, నాయకులు రాజు, వరప్రసాద్, ముఖేశ్ పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి ఆహ్వానం

**నిజాంపేట్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పూజిత కాలనీలో నిర్వహించనున్న వినాయకచవితి పండుగ వేడుకలకు ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం ఆహ్వానించారు. వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులను వేడుకలకు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కాలనీలో ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఘనంగా వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. పండుగ సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 22ఏ జాబితా నుంచి ప్లాట్లను తొలగించేందుకు కృషి

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**జీడిమెట్ల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త**

నియోజకవర్గ పరిధిలోని పలుకాలనీలకు చెందిన ప్లాట్లను 22/ఏ ప్రొహిబిటెడ్ జాబితాలో చేర్చడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులకు అండగా నిలుస్తానని కుత్బుల్లాపూర్ మాజీఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. తమ స్థలాలను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు తదితర వ్యవహారాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తమ ప్లాట్లను 22/ఏ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 22/ఏ ప్రొహిబిటెడ్ జాబితాలో వేల ఎకరాల భూములు, పలు కాలనీల్లోని ప్లాట్లను చేర్చడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లి, అర్హత ఉన్న ప్లాట్లను 22/ఏ జాబితా నుంచి తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ తదితర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సహకరిస్తానని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం వినాయక చవితి సందర్భంగా పలు కాలనీల్లో నిర్వహించనున్న పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ నిర్వాహకులు కూన శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్




డా. రమణనాయక్‌ను సత్కరిస్తున్న బ్రహ్మకుమారీస్

## ఘనంగా కొనసాగిన 'ఇంజనీర్స్ డే'

**సైఫాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** బ్రహ్మకుమారీస్ సైంటిస్ట్స్, ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్ట్స్ విభాగం, బ్రహ్మకుమారీస్ పీస్ హౌస్ హైదరాబాద్ సహకారంతో 'ఇంజనీర్స్ డే'ను పురస్కరించుకుని ఆదివారం ఆదర్శ్‌నగర్‌లోని బిర్లా కాన్ఫరెన్స్ హాల్‌లో 'జాతి నిర్మాణకర్తలకు గౌరవం' థీమ్‌తో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్, తెలంగాణ స్టేట్ సెంటర్ ఛైర్మన్ డా.రమణనాయక్ మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా రాజయోగం, ధ్యానం, ఆధ్యాత్మిక విలువల ప్రయోజనాలను ఇంజనీర్లకు పరిచయం చేయాలని కోరారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బికె అంజలి మాట్లాడుతూ భౌతిక అభివృద్ధితోపాటు ఆధ్యాత్మిక వికాసం కూడా అవసరమన్నారు. 'సంతోషానికి భౌతికవాదం, ఆధ్యాత్మికత మధ్య సమతుల్యత అవసరమని, మనం మనలోకి కూడా చూసుకోవాలన్నారు'. తెలంగాణ స్టేట్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఇఎస్‌జి కమిటీ ప్రతినిధి జి.బాలసుబ్రహ్మణ్యం, బికె మీనాక్షి, బికె సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన 1వ వార్డు నేతలు

**అడ్డగుట్ట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని 28 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంలో 1వ వార్డులోనే 8 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించినందుకు 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేతలు,కాలనీ పెద్దలు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నయనానందకరం ఖ్యాతి కూచిపూడి రంగప్రవేశం

**రవీంద్రభారతి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** ప్రముఖ నాట్యగురువు బొంపల్లి సుధీర్‌రావు శిష్యురాలు పుట్ట ఖ్యాతి కూచిపూడి రంగప్రవేశం సద్గురు శ్రీశివానంద నృత్యమాల అకాడమీ ఆధ్వర్యంలో నయనానందకరంగా జరిగింది.. పిన్నవయస్సులోనే భారతీయ శాస్త్రీయ నృత్యాలపై అభిరుచి ఆసక్తితో కూచిపూడి నృత్యశిక్షణ ప్రారంభించిన ఖ్యాతి, తల్లిదండ్రులు రవి, రాణిలు, గురువు బి.సుధీర్‌రావు ప్రోత్సాహంతో సంపూర్ణ పరిణతితో నేడు కూచిపూడి రంగప్రవేశం చేసింది. ఖ్యాతి తన రంగప్రవేశాన్ని ముందుగా హంసధ్వని రాగం ఆదితాళంలో గజవదన అంశంతో ప్రారంభించి శ్రీరాగం ఆదితాళంలో ఎందరో మహానుభావులు; సిదేంద్రయోగి విరచిత భామాకలాపం; గురువు బి.సుధీర్‌రావు కొరియోగ్రఫీలో హంసధ్వని రాగం ఆదితాళంలో శంకర శ్రీగిరి; రాగమాలిక రాగంలో జయజయ దుర్గే తదితర అంశాలను శ్రుతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించి ఆహుతులను ప్రశంసలు అందుకుంది. గురువు బి.సుధీర్‌రావు నట్టువాంగం, మంథా శ్రీనివాస్ గాత్రం, రాజగోపాలాచారి మృదంగం, ఆర్.సుధాకర్ వీణ, కె.సాయికుమార్ వయోలిన్, సాయి భరద్వాజ్ వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సినీ నటుడు పద్మశ్రీ ఎం.మురళీమోహన్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల తదితరులు ఖ్యాతిని ఘనంగా సత్కరించి శుభాశీస్సులందజేసి గురువును అభినందించారు.



పుట్ట ఖ్యాతి కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఒక దృశ్యం

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో ప్రస్తావించారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్,గ్రేవ్ యార్డు ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ద్వారా వచ్చిన రూ. 338 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. అనివార్య కారణాలతో పనులు జాప్యంగా జరుగుతున్నాయని, అభివృద్ధి పనులు చేపట్టేందుకు పనులు వేగవంతంగా సాగాలని ప్రస్తావించారు. నియోజకవర్గంలో మౌళిక వసతులు, క్రీడా సదుపాయాలు,రహదారి అభివృద్ధి, ప్రజావసరాలకు సంబంధించిన ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలన్నారు.

**క్యూర్ బిల్లు కీలకం...**

రోడ్లు, డ్రైనేజీ, కేబుళ్ల పనుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజాధనం వృధా అవుతుందని, క్యూర్ యాప్ ద్వారా పౌర సేవలను డిజిటల్‌గా అందుబాటులోకి తీసుకు రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ చారిత్రక బిల్లును రాజకీయాలకు అతీతంగా ఏక గ్రీవంగా ఆమోదించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో ప్రస్తావించారు. దీంతో హైదరాబాద్ భవిష్యత్తుకు ఎంతో అవసరమన్నారు.

## 'ఓల్డ్ సిటీ కే రాజా' మహా ఆగమనం...పుర వీధుల్లో వైభవం

**చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** టీమ్ శశాంక్ తివారి ఆధ్వర్యంలో 'ఓల్డ్ సిటీ కే రాజా' మహా ఆగమనం శనివారం రాత్రి పుర వీధుల్లో వైభవంగా సాగింది. శాలిబండ నాగులచింత చౌరస్తా, లాల్‌దర్వాజా మోడ్ 'తివారి టవర్స్' వద్ద ఏర్పాటు చేసిన భారీ ట్రస్, కళ్ల మిరిమిట్లు గొల్పే హైవోల్ట్ విద్యుత్ దీపాలు, డిజేలో మహా గణపతి పాటలు, దేవతా మూర్తుల, బాల గంగాధర్ తిలక్ చిత్రాలు, బ్యాండు మేళాలు, కళాకారుల ప్రదర్శనలు, వందలాది యువకుల నృత్యాల మధ్య అర్చక స్వాములు రాజాకు స్వాగతం పలికారు. వేద మంత్రాలు, విశేష పూజల నడుమ ఎతైన మండపంలో 30 అడుగుల గణనాథుని ప్రతిష్ఠించారు. ఒరిస్సా పూరిని పోలిన బలభద్రుడు, సుభద్ర, జగన్నాథస్వామి విగ్రహాలు మండపానికి ఆకర్షణగా నిలిచాయి. ఎంతో సుందరమైన రూపాలలో దైవత్వం ఉట్టిపడింది. నిర్వాహకులు రాకేష్ తివారి కుటుంబ సభ్యులు, టీమ్ శశాంక్ తివారి బృందం రాజాకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర నీరాజనాలిచ్చారు. అనంతరం ప్రత్యేకంగా రప్పించిన పండితులచే గణేషుడికి, శ్రీ జగన్నాథ స్వామికి గంగా హారతి చేపట్టారు. పాతబస్తీకే ప్రత్యేకమైన రాజాను, గంగా హారతిని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో లాల్‌దర్వాజా మోడ్ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో మిరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయం ఛైర్మన్ గాజుల అంజయ్య, ఉమ్మడి కమిటీ ఛైర్మన్ ఎం.మధుసూదన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మొగల్‌పురా ఇన్‌స్పెక్టర్ సి.శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కోలాహలంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంన చైతన్యపురిలో ఆదివారం శ్రీకృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు వేలాదిమంది శ్రీకృష్ణుడి భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంన శ్రీకృష్ణుడి ప్రతిమను శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్‌లో వేదిక నిర్మించి స్వామికి ప్రతిరోజు నిత్యపూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 10వరోజు ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు ఊరేగింపు కార్యక్రమం శ్రీకృష్ణుడి భజనలు ఆటపాటలతో ముందుకు సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, చైతన్యపురి మాజీ కార్పొరేటర్స్ జిన్నారం విఠల్‌రెడ్డి, రంగా నర్సింహగుప్త హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరి, విశ్వనాథం, జనార్ధనరావు, పవన్, ఎన్ఎస్.కుమార్, నర్సింహాచారి, సుందర్, డీ.ప్రవీణ్, మహేష్, మధు, ముకుందా, సుజాత, ప్రియ, రమ, మంజుల పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

# పిల్లల్లో క్రీడాప్రతిభను గుర్తించడం అవసరం

### ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:**

సైక్లింగ్ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పిల్లల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందిస్తుందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. డాక్టర్ మ్యాక్స్‌వెల్ ట్రెవర్ సైక్లింగ్ వెల్ఫేర్ అసోసియేషన్(ఎంటిసిడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సిఎఫ్ఐ) సాంకేతిక పర్యవేక్షణ, తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ సహకారంతో నాగోల్ డివిజన్ బండ్లగూడలో ఆదివారం నిర్వహించిన 1వ క్యాడెట్ నేషనల్ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2026కు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డితో కలిసి జెండా ఊపి క్రీడను ప్రారంభించారు.ఈ జాతీయస్థాయి పోటీల్లో దేశంలోని 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 8 నుంచి 11 సంవత్సరాల వయస్సు గల 154 రైడర్స్ బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. జాతీయస్థాయి సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడం అభినందనీయమని, దేశవ్యాప్తంగావచ్చిన చిన్నారులకు ఇలాంటి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, కోచ్‌లు, నిర్వాహకులు అందిస్తున్న ప్రోత్సాహంవల్ల భవిష్యత్తులో మరెంతో మంది యువ సైక్లిస్టులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధన చేయాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంటిసిడబ్ల్యూఏ అధ్యక్షుడు డాక్టర్ మ్యాక్స్‌వెల్ ట్రెవర్, జనరల్ సెక్రటరీ ఎం.కె.పాషా, సైక్లింగ్ ఫెడరేషన్ ప్రతినిధులు,కోచ్‌లు, తల్లిదండ్రులు, వివిధ రాష్ట్రాల యువ సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు.




సైక్లింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

## మండపాల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి

**బేగంపేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** పర్యావరణ హితంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని,మండపాల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్, సీఎం ప్రజావాణీ రాష్ట్ర ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు.విఘ్నాలను తొలగించి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యం ఆయురారోగ్యాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆమె కోరుకున్నారు. వినాయక చవితిని ప్రజలంతా భక్తి శ్రద్దలతో ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆమె కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పండుగను పర్యావరణ రహితంగా నిర్వహించాలన్నారు. గణేష్ మండపాల వద్ద భక్తులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ కనెక్షన్లు సరిగా ఉన్నాయో లేదో తరచూ గమనిస్తూ ఉండాలన్నారు.గణనాధుని ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని గద్వాల విజయలక్ష్మి ఆకాక్షించారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతులను ప్రతిష్టించాలి

**అడ్డగుట్ట, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను ఉపయోగించాలని కంటోన్మెంట్ బోరుడనమాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో యువర్ నేబర్ లవ్ యువర్ సెల్ఫ్ కార్యక్రమంలో భాగంగా బోయిన్‌పల్లి ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వాసు గౌడ్, సాయిబాబా యాదవ్, యాదగిరి, సురేశ్, సత్యనారాయణ, హరి, కరన్ సింగ్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల పంపిణీ

**అడ్డగుట్ట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణేషులను ప్రతిష్ఠించి పూజించాలని మాజీ కార్పోరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి అన్నారు. అడ్డగుట్టలోని లింగాని కార్యాలయం వద్ద ఆదివారం ఆమె మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలర్స్,కెమికల్స్‌తో తయారు చేసిన విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, ఆమె తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని మట్టి గణేషులను పూజించాలని కోరారు.ఈ పంపిణీ కార్యక్రమంలో నాయకులు లింగాని శ్రీనివాస్, దేవయ్య, రామప్ప, అబ్బమ్మ, భాస్కర్ రాజు, వెంకటేష్, పరుశురాం, యాదగిరి, సుధాకర్, కిరణ్, రాము, శంకర్ స్థానిక బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**హెచ్ఎల్ రాఘవేంద్ర కాలనీలో...**

**పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలోని ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట సిద్ధిరాములు, ఆలయ కమిటీ ఛైర్మన్ టీ.రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ తోకల నగేష్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి చింతనూరి రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమిషనర్ శంకర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతి కాలనీలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో భాగంగా హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో 200 మట్టి వినాయక విగ్రహాలను అందుబాటులో ఉంచారు. ప్రతి ఇంట్లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని నిర్వాహకులు కాలనీ వాసులకు సూచించారు. మట్టి విగ్రహాలతో వినాయకుడిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా భావించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**కార్వాన్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో...**

**కార్వాన్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కార్వాన్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో కార్వాన్ మార్కండేయ భవనం ప్రాంగణంలో మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీ శివమార్కండేయ స్వామి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షులు అట్టిపాముల నర్సింగ్‌రావు, అతిధులుగా కార్వాన్ పద్మశాలి యువజన యువజన సంఘం అధ్యక్షులు జల్దా జితేందర్, ప్రధాన కార్యదర్శి దాసరి దుర్గరాజు పాల్గొని ప్రజలకు వినాయక మట్టి విగ్రహాలను పంపిణి చేసారు. కార్యక్రమంలో దోర్నాల ప్రసాద్,ముత్యాల భాస్కర్, ఉత్తరపల్లి దయానంద్, చిలువేరు క్రాంతి,వడ్డేపల్లి యోగేష్,గుంగ శేఖర్ పాల్గొని సేవలందించారు.

**ఎస్ఆర్ నగర్‌లో...**

**సంజీవరెడ్డినగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఎస్సార్ నగర్ డివిజన్‌లో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఏఐసీసీ సభ్యురాలు డా. కోట నీలిమ నాయకత్వంలో ఎస్సార్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి రవి కిరణ్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. డివిజన్ పరిధిలోని ప్రజలకు పర్యావరణహిత వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రకృతికి హాని కలగకుండా పండుగలను జరుపుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణహిత విగ్రహాలను పూజించడం ద్వారా భక్తి, సంప్రదాయాలతో పాటు ప్రకృతిని కూడా కాపాడినవాం మవుతామని రవి కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**వికసిత్ భారత్ మండంలో...**

**చాంద్రాయణగుట్ట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఉప్పుగూడ మల్లిఖార్జున నగర్ యూత్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని వికసిత భారత్ 2047 థీమ్‌తో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వాహకులు మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. అసోసియేషన్ వైస్ చైర్మన్ సుశీల్ కుమార్‌చారి, కోశాధికారి గుండు శ్రీకాంత్, ప్రతినిధులు రఘు, మనీష్ తదితరులు మల్లికార్జున నగర్ పరిసర బస్తీలకు చెందిన ప్రజలకు ఎకో గణేషుని ఏర్పాటు చేయటం వల్ల పర్యావరణానికి కలిగే మేలును వివరించారు. ఆకర్షణీయమైన కృత్రిమ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో జరిగే నష్టాన్ని తెలియజేశారు. ప్రతి ఒక్కరు మట్టి గణేషులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. మట్టి గణేషులపై జనం ఆసక్తి చూపినందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.

**బోరబండ చౌరస్తాలో...**

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** పిఓపి విగ్రహాల వల్ల చెరువులు పర్యావరణం కలుషిత మవుతున్నాయని మట్టి విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని జిహెచ్ఎంసి మాజీ ఉప మేయర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. వినాయక చవితి సందర్భంగా బోరబండ చౌరాస్తలో ఆదివారం మట్టి విగ్రహాలను ఎస్థానికంగా ఉన్న ప్రజలకు సంక్షేమ సంఘాల నాయకులకు పంపిణీ చేశారు. ప్రజలందరు పర్యావరణ అనుకూలంగా వినాయక చవితి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## వ్యక్తిత్వ వికాసానికి సోపానం శాస్త్రీయ కళలు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** భారతీయ వారసత్వ కళలు వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానసంపదకు, విద్యాభివృద్ధికి సోపానంగా ఎంతగానో దోహదపడతాయని ప్రఖ్యాత యక్షగాన కంఠీరవ పసుమర్తి శేషబాబు, ప్రముఖ సంగీత విద్యావంసులు ప్రొఫెసర్ కె.శేషులత విశ్వనాథ్ అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ నృత్యదీక్షాలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నృత్యార్పణం పేరిట శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు కమనీయంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పసుమర్తి శేషబాబు, శేషులత విశ్వనాత్, కె.శిల్పవల్లి, డా. వై.లలిత సింధూరి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత పెంపొందించడంలో శాస్త్రీయ నృత్యాలకు ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు. లక్ష్మీశంకర్ నేతృత్వంలో ప్రారంభమైన నృత్యదీక్షాలయ సంస్థ మూడు దశాబ్దాలుగా శాస్త్రీయ నృత్య కళారంగానికి విశేష సేవలందిస్తుందని ప్రశంసించారు. సభ సమన్వయకర్త వెంకట్ దీక్షితులు సభకు స్వాగతం పలుకగా సభకుముందు కళాకారులు చారిత్రక, పౌరాణిక, ఆధ్యాత్మిక అంశాలను ప్రతిబింబించే అగస్త్య మహర్షి, ఛత్రపతి శివాజీ, శ్రీ రామకృష్ణ పరమహంస, రమణ మహర్షి వంటి మహనీయుల జీవితాలు, భావజాలాన్ని నృత్యరూపకాలు ప్రదర్శించి విచ్చేసిన అశేష ప్రేక్షకులను ఆకట్టుకుని మంత్రముగ్ధులను చేశారు.

# మొరంగపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ చంద్రప్రియ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న చంద్రప్రియ

**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 13. ప్రభాతవార్త:** ఆపదలో ఉన్నటువంటి కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, అండగా నేనున్నాని భరోసా ఇవ్వడం, అవసరమైనవారికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని మనచంద్ర ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఈ సంధర్భంగా ఆదివారం ఆమె మోమిన్‌పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను కలిసి పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతు వికారాబాద్ నియోజకవర్గం నుండి తమ తండ్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా, పలు శాఖల మంత్రిగా మన జిల్లాకు అనేకరకాల పనులు మంజూరు చేసి రాష్ట్రంలో మంచి గుర్తింపు సంపాదించాడని గుర్తుచేస్తు, తన కోరిక మేరకు ఈ మన చంద్ర ఫౌండేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని, పౌండేషన్ చైర్మన్ గా విధులు చేపట్టిన నేను మా తండ్రి కోరికను తీర్చాలనే ఆలోచనతో ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన, ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నా, వారికి ధైర్యం చెప్పి అవసరమైన సహాయం చేయడం జరుగుతుందని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఇటీవల మృతి చెందిన మొరంగపల్లి గ్రామవాసి మంగళికుంట్ల సరళమ్మ కుటుంబాన్ని, ముస్తాక్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లన్నగారి భూపతిరెడ్డి కుటుంబాన్ని, పట్లోళ్ల నరసింహ్మా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రికి నమ్మిన బంటు, కుడి బుజంలాంటి యువ నాయకుడు వెల్చాల్ మధుసూధన్ రెడ్డి, బుధారపు బుచ్చిరెడ్డి, మాజి సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, సుధాక్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు పులిగారి వెంకటయ్య పట్లోళ్ళ కృష్ణారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, వడ్ల మాణిక్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొదునంపల్లిలో కాంగ్రెస్‌కు భారీ షాక్

### - బిఆర్ఎస్‌లోకి 100 మంది చేరిక - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

**కేశంపేట సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని బొదునంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు కంటెస్టెంట్ సర్పంచ్ పిప్పళ్ళ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ వర్గంలో చేరారు. పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. కెసిఆర్ తెలంగాణకు చేసిన అభివృద్ధి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు రాష్ట్ర భవిష్యత్తు మరియు గ్రామీణ ప్రాంతాల ప్రగతి కేవలం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని ప్రజలు బలంగా నమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణతో పాటు దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు మిషన్ భగీరథ కళ్యాణ లక్షి ్మ అసరా పెన్షన్ వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన తెలిపారు పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిచ్చారు బొద్దునపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని పార్టీలోనూ చేరిన కార్యకర్తలకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ. బి ఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. భారీ సంఖ్యలో చేరికలతో బొదునంపల్లిలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎదురే చెన్నయ్య, గొరిగే కోటీశ్వర్, తోడుం చిన్న కృష్ణయ్య, హరేందర్, దోమ కిష్టయ్య, కొనయపల్లి లక్ష ్మయ్య, బొరిగే వెంకటయ్య, గొరిగే నరసింహ, ఎదిరే ఐలయ్య, ఇమ్మిడి రాములు, ఇమ్మిడి నరసింహ, గుట్టల యాదయ్య, ఇమ్మిడి వెంకటయ్య, పిప్పళ్ళ కుమార్, నీల నారాయణ, గొడుగు కుమార్, ఎదురే మహేష్, కోసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిప్పళ్ళ సాయిలు, పిప్పళ్ళ రాములు, పిప్పళ్ళ రాధాకృష్ణ, దయ్యాల యాదయ్య, దోమ యాదయ్య, పిచ్చకుంట్ల శ్రీకాంత్, పిచ్చకుంట్ల కుమార్, పిచ్చకుంట్ల రాఘవ, పిచ్చకుంట్ల విజయ్, గుట్టల మల్లయ్య, బుడుగు నరసింహ, మాల నరసింహ, పిప్పళ్ళ మల్లేష్, ఆవ అంజయ్య, ఎదురే శ్రీశైలం, తుడుం మహేష్, తుడుం రవికుమార్, పిప్పళ్ళ యాదయ్య, బాయ్ గడ్డ చంద్రయ్య, దోమ జగదీష్, తుడుం మనీష్, తుడుం సాయి, పిచ్చకుంట్ల శేఖర్ పిచ్చకుంట్ల రమేష్, తుడుం ప్రదీప్, పిప్పల శ్రీకాంత్, బిక్షపతి, గణేష్, శ్రీకాంత్, బుడుగు శ్రీశైలం, ఎగిరే చంద్రశేఖర్, గౌతమ్, శివకుమార్, ఇమ్మిడి అరుణ్, గొరిగే శ్రీనాథ్, గొరిగే చింటు, గొరిగి నందు, ఎగిరే రామకృష్ణ పాల్గొన్నారు.

# కాడ్లాపూర్ రైతులను ఇబ్బందులు గ్రామానికి తరలించాలి

### - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్




పోలీస్‌స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్, ప్రభాతవార్త:** కాడ్లాపూర్ రైతులనుఇబ్బందులకు గురి చేయకుండా వారి గ్రామానికి తరలించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో పరిగి మండలం కాడ్లాపూర్ రైతులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మీడయాతో మాట్లాడుతూ, పరిగి మండలం కాడ్లాపూర్ రైతులు పరిశ్రమల స్థాపనకు భూములు ఇవ్వమని ధర్నా చేస్తుంటే అమానుషంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తూ వారికి మంచినీళ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మంచి నటకిరీటి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్పీకర్ ప్రసాద్ కుమార్ డ్రామా చూడ చుచ్చటగా ఉందని చమత్కరించారు. వికారాబాద్ నియోజకవర్గంలో కేసులు పెట్టి జైళ్ళకు పంపించారని, ఇక్కడ స్పీకర్ పని అయిపోయిందని, ఇక రాష్ట్రంలో ఎస్సీ కేసులు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. ముఖ్య మంత్రి కుటుంబీకులకు మాత్రమే కమిషన్లు వస్తున్నాయని, ఆ కమిషన్లు తనకు కూడా రావడం లేదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అసెంబ్లీలో బాధతో ఏడ్చారని విమర్శించారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ కమిషన్ల కక్కుర్తితో వికారాబాద్‌లో అభివృద్ధి ఆగిపోతుందని, గతంలో 100 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా ఆ కాంట్రాక్టర్ ని కమిషన్లు అడిగారని, దీంతో ఆ కాంట్రాక్టర్ పారిపోయారని అన్నారు. వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రోడ్డుకు కూడా కమిషన్లు అడగడంతో సదరు కాంట్రాక్టర్ పారిపోయారని ఆరోపించారు. మోమిన్‌పేట్ మండలం ఎన్కతల గ్రామ సమీపంలో పరిశ్రమల వాడకు భూములను గత ప్రభుత్వం సేకరణ చేసి ఇచ్చిన సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి చేసేందుకు రాగా అక్కడ కూడా కమిషన్లు అడగడంతో కాంట్రాక్టర్ పారిపోవడంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు ఇక ఎన్నో రోజులు సాగవని ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇస్తే ఎస్సీలకు 6 లక్షలు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇక్కడ హామీ ఇచ్చి అసెంబ్లీలో ఏ ఒక్కరోజు కూడా ఎస్సీల గురించి ప్రస్తావించిన పాపాన పోలేదని అన్నారు. నియోజకవర్గ ప్రజలు కలిసేందుకు వస్తే మధ్యాహ్నం 12 తర్వాత కూడా కలవని పరిస్థితి ఉందని, ప్రసాద్‌కుమార్ ఎస్సీ లా అనుకోవడం లేదని, పెద్ద దొర లా అనుకుంటున్నారని విమర్శించారు. సమస్యలపై పోరాటం చేస్తుంటే ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టడం కాదు..రైతులను పేదలను ఆదుకునేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**వికారాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ హాజరయ్యారు. జిల్లా గోపా నూతన కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ కె.సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జి.సతీష్ గౌడ్, కోశాధికారిగా జి.వెంకటేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గ సభ్యులను జిల్లా కమిటీ ఎన్నుకోవాలని బండి సాయన్న గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. గౌడ కులంలో చాలామంది వెనుకబడి ఉన్నారని, కొందరు చదువులకు దూరం అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. విద, ఉద్యోగ పరంగా వెనుకబడిన గౌడలకు సహకారం అందించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మీరయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ గౌడ్, కే యాదగిరి గౌడ్, గోపా బాధ్యులు బందెప్ప గౌడ్, శ్రీహరి గౌడ్, రమేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, బాలరాజు గౌడ్, నారాయణ గౌడ్, శంకర్ గౌడ్, నర్సిములు గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రాందేవ్ బాబా జయంతి పాదయాత్ర

**కొత్తూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మార్వాడీ సమాజ ఆరాధ్య దైవం రాందేవ్ బాబా జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం కొత్తూరులో భక్తిశ్రద్ధలతో భారీ పాదయాత్ర నిర్వహించారు. రాందేవ్ బాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రకు వివిధ రాష్ట్రాలకు చెందిన మార్వాడీ సమాజ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్తూరు మున్సిపాలిటీ నుంచి ప్రారంభమైన పాదయాత్ర శివరాంపల్లి లోని రాందేవ్ బాబా మందిరం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా రాందేవ్ బాబా సేవా సమితి అధ్యక్షుడు అరవింద్ మీర్జా మాట్లాడుతూ.. రాందేవ్ బాబా మార్వాడీ సమాజానికి ఆరాధ్య దైవమని, ఆయన ఆశీస్సులతో సమాజం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. గత 19 సంవత్సరాలుగా రాందేవ్ బాబా జయంతి సందర్భంగా పాదయాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలినాళ్లలో కేవలం పది మందితో ప్రారంభమైన ఈ యాత్ర ప్రస్తుతం భక్తుల ఆదరణతో సుమారు 500 మందికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పాదయాత్రలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మార్వాడీ సమాజ సభ్యులు, రాందేవ్ బాబా భక్తులు పాల్గొన్నారు. డీజే పాటలు, భక్తి గీతాల నడుమ భక్తులు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొని బాబా నామస్మరణతో ముందుకు సాగారు. పాదయాత్ర సందర్భంగా కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డిని మార్వాడీ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏటా నిర్వహిస్తున్న పాదయాత్రకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఈసారి అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. పాదయాత్ర విజయవంతంగా కొనసాగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సంఘం సభ్యులు నిర్మల్, దాదిచ్, సజన్‌లాల్, సంక్ల, మనోజ్, వైష్ణవ్, హరిలాల్ శర్మ, నేమిచంద్, కచ్చు, సునీల్, గాలోత్, ఔర్, దినేష్ శర్మ, కలరామ్, గోదార, అశోక్ పటేల్, మూలారం, పవన్ శర్మ, చేతన్ శర్మ, భీమ్ కుమార్, శ్యామ్, బాన్వర్‌లాల్ శర్మ, లక్షీ ్మకాంత్, రాహుల్, సునీల్, సుజిత్, పంకజ్, శంకర్,

# సందీప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి గణపయ్యల విగ్రహాల పంపిణీ

వికారాబాద్, ప్రభాతవార్తః వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు. పర్యావరణహితమైన మట్టి గణపయ్యలను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు సందీప్‌కుమార్ తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, మట్టి విగ్రహాల వినియోగంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు ప్రకృతి పరిరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన సూచించారు. మట్టి గణపయ్యలను పూజించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పర్యావరణహితమైన ఆలోచనలను ప్రోత్సహించడంలో భాగంగానే ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు సందీప్ కుమార్ తెలిపారు.

# నాణ్యతే వ్యాపార విజయానికి బాట

### కస్టమర్ల నమ్మకాన్ని చూరగొనాలి.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** హోటల్ వ్యాపారంలో నాణ్యత, రుచితో పాటు కస్టమర్ల పట్ల ఆత్మీయత ఎంతో ముఖ్యమని, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొని మంచి పేరు సంపాదించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సీడీ తండా సమీపంలోని ఎన్‌హెచ్44 బైపాస్ వద్ద రంజిత్ సింగ్ ఏర్పాటు చేసిన మహి హోటల్ అండ్ రెస్టారెంట్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడ దేవేందర్ యాదవ్ తో పాటు సందర్శించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు రంజిత్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు రంజిత్ సింగ్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడమే తమ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఓనర్ చందర్ నాయక్, సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి, దేవేందర్ యాదవ్, కొత్తూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, మాజీ రాజేందర్ గౌడ్, బ్యాగరి యాదయ్య, మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రవి నాయక్, బండి కృష్ణ, కటిక రాజు, శ్రీధర్ రంగాపూర్, ఆంజనేయులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ డివిజన్ కాంగ్రెస్ పూర్తి స్థాయి కమిటీ ఎన్నిక

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని నియమించారు. మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ నివాసంలో ఆదివారం కమిటీని ప్రకటించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ నాయకులు డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్‌ను కలిశారు. ఈసందర్భంగా ఎంపిక చేసిన పూర్తి స్థాయి కమిటీని ఆయన ప్రకటించారు. డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా బత్తుల నరేశ్‌యాదవ్, సార శ్రీనివాస్‌గౌడ్, సల్లూరి నాగజ్యోతి, ప్రధాన కార్యదర్శులుగా ఎండి.అబ్దుల్‌ఖయ్యూమ్, మీసాల సుధాకర్‌రావు, మెల్గురం రామస్వామి, కందకట్ల మాధవరెడ్డి, కార్యదర్శులుగా కడపొల్ల రాజు, మీసాల సునీల్‌కుమార్, కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, ఎండి.సిరాజుద్దిన్‌ఖాజా, జెల్ల హేమంత్‌కుమార్, అధికార ప్రతినిధిగా కొత్తకొండ వెంకటేశ్, కోశాధికారిగా కట్కూరి నర్సింగ్‌రావు, కార్యవర్గసభ్యులుగా ఇరిటం మాధవి, శివరాత్రి సురేశ్, బి.రజితనాయక్, మొల్గురం గణేశ్, ఇమ్మడి రవీందర్‌రెడ్డి, బాబురావులను నియమించారు.

ఈకార్యక్రమంలో డిసిసి కార్యదర్శి మామిండ్ల ముత్యాలుయాదవ్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్,

ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తూ వచ్చే ఎంఎంసి ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం పనిచేయాలని వజ్రేశ్‌యాదవ్ సూచించారు.

# వాలీబాల్ లో శివారెడ్డి పేట గురుకుల విద్యార్థుల జోరు: జిల్లా స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు



**మోమిన్ పేట్. సెప్టెంబర్ 13. ప్రభాతవార్త:** జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానం.. జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక....వికారాబాద్ శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు. వికారాబాద్ జోనల్ స్థాయి బాలుర వాలీబాల్ అండర్17 టోర్నమెంట్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆటలో ప్రతి మ్యాచ్లోనూ ఉత్సాహంగా పోరాడిన విద్యార్థులు ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీ ఇచ్చి సత్తా చాటారు. జోనల్ స్థాయిలో రాణించిన శివారెడ్డి పేట్ గురుకుల పాఠశాల జట్టుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎస్. వినోద్ (9వ, తరగతి), అభిరామ్ (1వ, ఎంపీసీ), అరవింద్ (1వ ఎంపీసీ) లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## మట్టి వినాయకప్రతిమలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో ఆదివారం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రేసు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ప్రయాణికులకు మట్టి గణేశ విగ్రహాలను అందజేశారు. గణేశుడి పూజతో పాటు నిర్వహకులు ప్రకృతి పరిరక్షణకు కూడా బాధ్యత వహించాలని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, సులభంగా నీటిలో కలిసిపోయే మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా చెరువులు, నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడవచ్చని తెలిపారు. భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ హితమైన విధానంలో గణేష్ చవితి వేడుకలను నిర్వహించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, సగ్గు వేణుమాధవ్, లంబ సత్యనారాయణ, కె.రామ్మోహన్, రాఘవేందర్, నర్సింగ్‌రావు, హిమబిందు, బోగ లక్ష్మి, మమత శర్మ, కొంతం శంకర్‌రెడ్డి, సార మురళీగౌడ్, అంజనేయులు, అశోక్‌గౌడ్, విక్రాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# కుసుమ సాగుతో రైతులకు అధిక దిగుబడులు

**షాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** కుసుమ సాగుతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మాథుర్ అన్నారు. మండల పరిధిలోని ఎట్లఎర్రవల్లి గ్రామానికి చెందిన కుసుమ రైతులు రాజేం ద్రనగర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తక్కువ సమయంలో మంచి లాభాలు అందించే కుసుమ సాగును శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి, విలువ జోడింపు చేయడం ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, సరైన విత్తే సమయం, నేల పరీక్ష, సమతుల్య ఎరువుల వినియోగం, కలుపు నివారణ, తేమ సంరక్షణతో అధికదిగుబడులు సాధించవచ్చాన్నారు. సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ... నేల సారాన్ని పెంచేందుకు పశువుల ఎరువు, పచ్చిరొట్టె, జీవ ఎరువుల, పంట మార్పిడి తదితర పద్ధతులను పాటించాలని తెలిపారు. అనంతరం రైతులకు కుసుమ విత్తనాలను పంపిణీ చేసి, సంస్థలోని నూనెగింజల సాగు క్షేత్రాలను చూపించారు. బయోపాలిమార్ టెక్నాలజీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, ఉపసర్పంచ్ వేణుగోపాల్, రైతులు బాల్ రెడ్డి, రాములు, శ్రీనివాస్, నర్సింహులు, సత్తయ్య, జంగయ్య, టెక్నీషియన్లు నందీశ్వర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యం

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కడ్తాల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మూడవ రోజు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరాలు ప్రజల స్పందనతో విజయవంతమవుతున్నాయని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో మూడవ రోజు 850 రావడంతో 550 మందికి పరీక్షలు నిర్వహించగా, 320 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. అంతేకాక, 28 మందికి పైగా కంటి శుక్లాల ఆపరేషన్ల కోసం ఎంపికచేసినట్లు సుంకిరెడ్డి తెలిపారు. ఈ 15 నుంచి 19 వరకు ఆపరేషన్లు విడతల వారీగా కొనసాగనున్నాయి. కడ్తాల్ మండల పరిధిలోని ఉన్నా అన్ని గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రమేష్ యాదవ్, శ్రీపాతి, శేఖర్, రఫీ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బిసి సేన ఆధ్వర్యంలో రక్తదానం

**షాద్‌నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్. కృష్ణయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ బీసీల అభ్యున్నతికి మరింతగా పాటుపడాలని ఆకాంక్షి ంచారు. సమాజ సేవలో భాగంగా రక్తదానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సూప్ప ప్రకాష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షురాలు కే. సరస్వతి, ఉపాధ్యక్షురాలు పద్మ, బీసీ నాయకులు రవికుమార్ గౌడ్‌తో పాటు షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల బీసీ సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల వీర పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానానికి విముక్తి: ఎన్. రామచంద్ర రావు

**షాద్‌నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఆపరేషన్ పోలోలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న యుద్ధ ట్యాంక్ దగ్గర నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరవీరుల స్మారకార్థం పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, డాక్టర్ కె. లక్ష ్మణ్, విమోచన కమిటీ చైర్మన్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే హరీష్, ఎమ్మెల్సీ కొమరయ్య, డాక్టర్ గౌతమ్ రావు, కాసం వెంకటేశ్వర్లు, భాషా, కెప్టెన్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి, భరత్ గౌడ్, విమోచన కమిటీ సభ్యులు కిరణ్, సంజయ్, రవీందర్ రావు, డాక్టర్ వెంకట్ రెడ్డి, స్పోర్ట్స్ సెల్ శ్రీధర్ తదితరులు, పెద్ద సంఖ్యలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## విఘ్నాలను తొలగించే గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిద్దాం: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** వినాయక చవితి హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని, ఏ శుభకార్యమైనా వినాయకుడి పూజతో ప్రారంభించడం హిందూ సంప్రదాయమని వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వివేకానంద విద్యాసంస్థలు, సత్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. గత 15 సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని కోరారు. స్థానికంగా తయారయ్యే మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించాలని కోరారు. హిందూ పండుగలు కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూగణనాథుడిని పూజించి విఘ్నాలను తొలగించుకుందాం.

## వనపర్తి జిల్లా ఆదివాసీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అబ్జర్వర్ శ్రీను నాయక్

**షాద్‌నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసి కాంగ్రెస్ వనపర్తి జిల్లా అబ్జర్వర్ శ్రీను నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకలతో పాటు మండల అధ్యక్షులు నియామకాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఆదివాసి కాంగ్రెస్ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పునర్నిర్మాణం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాలకు చేరవేయాలని సూచించారు. సంక్షేమ రథసారథి మన జిల్లా బిడ్డ అయిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పనిచేయాలని నాయకత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీన నిర్వహించబోయే వనపర్తి జిల్లా స్థాయి ఆదివాసి కాంగ్రెస్ సమావేశానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అదేవిధంగా జిల్లా అధ్యక్షులకు మండల అధ్యక్షులకు ఆసక్తి కలవారు దరఖాస్తులను పెట్టుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ శాఖల్లో అంధులైన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలి

## విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం



మేడ్చల్ జిల్లా తూంకుంటలో జరిగిన విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు,కమిటీ నాయకులు

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త** వికలాంగుల చట్టం 2016, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగ అన్ని ప్రభుత్వ శాఖల్లో అంధులైన ఉద్యోగులకు ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించాలని విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాస్(ఎంపిడిఓ) ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంటలో విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కె.శ్రీనివాస్(ఎంపిడిఓ) మాట్లాడుతూ వికలాంగులుగ ఉన్న అంధులైన ప్రభుత్వ ఉద్యోగులకు విధి నిర్వాహణలో కొన్నింటికి మినహింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డిపార్ట్‌మెంటల్ పరీక్షల మినహింపు, ఎలక్షన్ డ్యూటీ నుంచి, ముఖ గుర్తింపు హాజరు వాటిపై ప్రభుత్వం మినహింపు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ కోరిందని అన్నారు. వికలాంగులుగ ఉన్న అంధులైన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, అసోసియేట్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.మురళి, వై.కోటీశ్వరి, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. దీనిలో అదిలాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు కె.సందీప్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.భస్వరాజు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీశైలం, సిద్దిపేట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నందన్‌లు పాల్గొన్నారు. సభ్యులు, పలువురు అంధులైన ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం

## సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన



ఉప్పల్ భగాయత్‌కు విచ్చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణంకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆదివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణంకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగ జరిగిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సౌమ్యులని, ఆత్మాభిమానం అధికంగా ఉన్నవాళ్లని, ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉన్నప్పటికీ ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవటానికి ఇష్టపడరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాజీ సిఎంలు చెన్నారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్‌ఆర్ హాయాంలో కేబినెట్‌లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చారని, గల్లాపెట్టె (ఆర్థికశాఖ) నిర్వాహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారన్నారు. మాజీ సిఎం రోశయ్య సేవలను గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి నాయకులుగా ఒకే ఒక్కడు ఆర్యవైశ్యుల నుంచి జాతిపిత మహాత్మాగాంధీ రాణించారని, ప్రపంచంలో ఏదేశం వెళ్లినా మహాత్మాగాంధీ గొప్పతనం తెలియజేస్తారన్నారు. దేశం కోసం సమగ్రతకు మహాత్మాగాంధీ ప్రాణాలు ఇస్తే, ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. ఆర్యవైశ్య భవనం పేదలుగా ఉన్న ఆర్యవైశ్య బిడ్డలకు సంపూర్ణంగా ఉపయోగపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణంకు సహకరిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్యవైశ్యులకు పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, మాజీ మంత్రి టిజి వెంకటేశ, ఎంఎల్‌ఎలు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త, బండారి లక్ష్మారెడ్డి, ప్రకాశ్‌గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, నవీన్‌యాదవ్, ఎంఎల్‌సి బొగ్గారపు దయానంద్‌గుప్త, మాజీ ఎంపి మధు యాస్కి, ఆర్యవైశ్య ప్రముఖులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అమరవాధి లక్ష్మీనారాయణ, మరి కొందరు, మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ రామలింగేశ్వరుడు

# అల్లాపూర్‌లో నేడు ఘనంగా రామలింగేశ్వరుడి పల్లకి సేవ

**సెద్దేముల్. సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** శ్రావణమాసం ముగింపును పురస్కరించుకొని తాండూరు మండలం అల్లాపూర్ గ్రామంలో ప్రతి యేటా శ్రీరామలింగేశ్వరస్వామివారి ఆలయంలో నిర్వహించే అధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శ్రావణమాస భక్తి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా అధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందిస్తున్నామని ఆలయ కమిటి చైర్మెన్ విజయకుమార్, ఆలయ ధర్మకర్తలు పేర్కొన్నారు. భక్తుల కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో నేడు ( సోమవారం ) ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు పల్లకి సేవ, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అబిషేకాలు నిర్వహించిన అనంతరం పల్లకిసేవను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్లకిసేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పల్లకిసేవ అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని వారు కోరారు. శ్రీ రామలింగేశ్వరస్వామి దర్శనం, సేవలో పాల్గొనడం భక్తులకు అద్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు.



ఆలయంలో కొలువుదీరిన శ్రీరామలింగేశ్వరుడు

# సమస్యలు పరిష్కరించాలని మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పించిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం

**మోమిన్‌పేట్, సెప్టెంబరు 13. ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సమస్యలను పరిస్కరించాలని రాష్ట్ర వ్యవస్థాప అధ్యక్షులు సొదాని భూమన్న యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యధర్శి కరణం కీర్తి రామకృష్ణ ల ఆద్వర్యంలో శనివారం గౌరవ తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) కు కలిసి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల స్థితి గతుల గురించి వివరించి సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. ముందుగా మంత్రిని ఘనంగా సన్మానించి,తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఆధ్వర్యంలో గ్రామాలలో సర్పంచ్లు ఎదుర్కొంటున్న సమస్యలు తద్వారా కుంటుపడుతున్న గ్రామ అభివృద్ధి విషయమై చర్చించుకోవడం జరిగినది. గ్రామాలలో సర్పంచులు మూకుమడిగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు మరియు సమస్యలని తక్షణమే పరిష్కరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ క్రింద తెలిపిన ప్రధాన డిమాండ్లను మీ ముందు ఉంచుతున్నట్లు....సర్పంచ్ కు మరియు ఉపసర్పంచ్ కు మధ్య ఉన్న జాయింట్ చెక్ పవర్ను రద్దుచేయాలి. (రాజకీయ విబేధాల కారణంగా గ్రామ అభివృద్ధి పనులు జాప్యం జరుగుతున్నందున సర్పంచ్ యొక్క గౌరవ వేతనం రూ.6500/ నుండి రూ.25,000/ కు పెంచుట గురించి, గ్రామపంచాయితికి సంబంధించిన కరెంట్ బిల్లులను ప్రభుత్వం నేరుగా చెల్లించాలి. గ్రామపంచాయితీ పరిధిలోని అనుమతులు సర్పంచ్ పరిధిలో ఉండాలి. గృహనిర్మాణ అనుమతి, పరిశ్రమల అనుమతి, లేఅవుట్ల అనుమతి తదితర అనుమతులు) గతంలో విధంగా గ్రామపంచాయితీ పరిధిలోని భూములు రిజిస్ట్రేషన్ ఫీజులను 50,శాతం గ్రామపంచాయితీ అకౌంట్లో నేరుగా జమచేయాలని మనవి. స్థానిక సంస్థల ఎం.ఎల్.సి. ఎన్నికలలో సర్పంచ్ల లకు ఓటు హక్కు కల్పించాలి. కొత్త పాలక వర్గాలు ఏర్పడ్డ రోజు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు గ్రామాల అభివృద్ధి కోసం "పది లక్షల రూపాయలు" నేరుగా గ్రామపంచాయితీ ఖాతాలో వేస్తానని హామీ ఇచ్చినారు. ఇట్టి హామీని నెరవేర్చుట. 15వ, ఆర్థిక సంఘం నిధులపై పల్లె ప్రగతి పనులపై పూర్తి అధికారం సర్పంచ్ లకు ఉండాలి. ఈ నిధులకు సంబంధించి "టైడ్ అన్టైడ్" అనే ఆక్టివిటీ కండీషన్ తొలగించాలి. 73..74 రాజాగ్యంలో చేర్చబడిన 243, ఆర్టికల్లో చేర్చబడిన 29, అంశాలను గ్రామపంచాయితీలకు అధికారం ఇవ్వాలని కోరారు. ఇట్టి విషయమై తెలంగాణ సర్పంచుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని, ఇట్టి విషయమై సానుకూలంగా మంత్రి సీతక్క తెలిపారని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యధర్శి, మోమిన్‌పేట్ మండలం కోల్కుంద సర్పంచ్ కరణం కీర్తిరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘాల నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.



రాంపల్లిలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# మట్టి గణపతులను ప్రతిష్టిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

## మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్టిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందామని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లిలో మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి ఆద్వర్యంలో మట్టి విగ్రహల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారింగ్ విగ్రహల నిమజ్జనం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను ప్రతిష్టించి సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు ప్రకృతిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. గణేష్ ఉత్సవ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు పర్యావరణహిత గణేష్ ఉత్సవాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండి అంజయ్యగౌడ్, పరకాల పెంటయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

## మేడ్చల్ ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

**శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** మట్టి వినాయకులను పూజించటం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి సూచించారు. మట్టి వినాయకుని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్రజలను చైతన్యం చేస్తూ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఆదివారం మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పోరేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని శామీర్‌పేట డివిజన్ దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామస్వామి ఆలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయకుల విగ్రహాలను ప్రతిష్టించి పూజించటం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించవచ్చన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోతాయని చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులు కలుషితం కాకుండ ఉంటాయని అన్నారు. రసాయనాలు,ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నిమజ్జనం సమయంలో నీటి కలుషితం కావటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పెట్టి పూజించాలని జైపాల్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డి, శ్రీసీతారామస్వామి ఆలయ మాజీ చైర్మన్లు దాసరి గోపాల్‌రెడ్డి, పెండం లక్ష్మినారాయణ, బిజెపి నాయకులు పి.నర్సింహ్మారెడ్డి, నాయకులు దుర్గం ప్రకాశ్‌గౌడ్,సూపర్‌వైజర్ ఆనంద్, రజిని, పలువురు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో శ్రావణమాసం ముగింపు పూజలు

**కొడంగల్,సెప్టెంబరు 13ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్ కాలనీలో కొలువైన శ్రీహనుమాన్ ఆలయంలో శ్రావణమాసం ముగింపు పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల అనితనర్సిములు అద్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్ పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నదానం(కాండ) కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మేన్‌ను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాలసులు మాట్లాడుతూ ఆలయ పునఃనిర్మాణానికి సహకరించిన ఎనుములు తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మేన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కుశగారి రాజశేఖర్, కోఅప్షన్ సభ్యులు రమేష్‌బాబులతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

# ప్రజల ఆరోగ్యానికి ప్రాముఖ్యతనివ్వండి

## రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

**నందిగామ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన వంటకాలు తయారుచేసి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఆదివారం నందిగామ మండలం సిడితాండ గ్రామపంచాయతీ పరిధిలోని 44 వ బైపాస్ జాతీయ రహదారిపై మాహి కేఫ్ అండ్ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భం గా ఎమ్మెల్యే మాటా ్లడుతూ నాణ్యత తో కూడిన రుచికరమైన వంటలు భోజన ప్రియులను ఆకట్టుకుంటాయని, ఆ దిశగా లాభాలను అర్జించొచ్చు అన్నారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై పూజలో పాల్గొన్నారు. అహల్లాదకర ప్రదేశంలో చందర్ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ప్రోపరేటర్ రంజిత్ సింగ్,సర్పంచ్ గబ్రు చౌహన్, మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, తులసి రామ్, ఉపసర్పంచ్ రవీందర్ నాయక్, పాత్లవత్ శ్రీను నాయక్, ల్నిబియా, జటావత్ లక్ష్మణ నాయక్, శంకర్ నాయక్, శ్రీను, కిషన్ నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నందిగామ బైపాస్ జాతీయ రహదారిలో రెస్టారెంట్ ప్రారంభఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ఔటర్ రింగ్ రోడ్డు పైన శామీర్‌పేట నుండి అంబర్‌పేట వైపు వెలుతుండగా కీసర ఎక్సిట్ 8 దగ్గర లారీని వెనక భాగం నుండి వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ అలేటి శిరీష్‌కుమార్ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మొద్దు

## బొదునం పల్లి గ్రామ సర్పంచ్ ఎగిరే నాగేశ్వర్

**కేశంపేట సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని బోధునంపల్లి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారంటూ వస్తున్న అసత్య ప్రచారాలను ఎవరో నమ్మవద్దు అంటూ అవి అన్ని అవాస్తవాలని గ్రామ సర్పంచ్ ఎదురె నాగేశ్వర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 100 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారని చెప్పడం కేవలం ఆ పార్టీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం ఆయన అన్నారు ఒక్క వ్యక్తిపై స్పష్టత లేని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి ప్రాథమిక సభ్యత్వం గానీ, అధికారిక పదవి గానీ లేవు వాళ్లు గతఅసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా పనిచేసిన వారు కేవలం అధికారం మారగానే కాంగ్రెస్ ముసుగు వేసుకుని నాటకాలాడుతు గందరగోళం సృష్టిస్తున్నారు. తెలిపారు షాద్ నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో అంజయ్య యాదవ్, నవీన్ రెడ్డిల మధ్య ఉన్న వర్గపోరు మరియు గుంపు రాజకీయాల్లోకి కాంగ్రెస్ పార్టీని లాగడం సమంజసం కాదు. సర్పంచ్ తెలిపారు బిఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను పావులుగా వాడుకుంటున్నారు విమర్శించారు. జరిగింది వర్గ మార్పిడి తప్ప బిఆర్ఎస్ లోని ఒక వర్గం నుంచి మరో వర్గంలోకి నాయకులు మారారే తప్ప, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క కార్యకర్త కూడా బిఆర్ఎస్ లో చేరలేదని ఆయన స్పష్టం చేశారు.

# వినాయక విగ్రహ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

## జినోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్




**శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** వినాయకుని విగ్రహాల మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు, పోలీసుల సూచనలు పాటించాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన శామీర్‌పేట మండలం తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ గోపగాని గురువయ్యగౌడ్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు,నవరాత్రుల సందర్భంగా గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించి, శాంతి యుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. గణేశ్ మండపాల నిర్వాహణకు సంబంధించిన సమాచారాన్ని పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. ఈ ఆన్‌లైన్ నమోదుకు ఎటువంటి రుసుం లేకుండా కేవలం గణేశ్ మండపం, నిర్వాహణకు సంబంధించిన సమాచారం కోసం మాత్రమే రూపొందించబడినట్లు తెలిపారు. మండపాల వివరాలు ముందస్తుగా పోలీసులకు అందుబాటులో ఉండటం ద్వారా బందోబస్తు ఇతర పోలీసు ఏర్పాట్లను సమర్దవంతంగ చేపట్టేందుకు వీలుఅవుతుందన్నారు. గణేశ్ ఉత్సవ నిర్వాహకులు కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి అప్లికేషన్ హార్డ్ కాపీని పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలన్నారు. మండపాలను ప్రజారవాణాకు, అంబులెన్స్‌లు, ఫైర్ ఇంజన్‌లు, ఇతర అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. విద్యుత్ శాఖ వారి అనుమతులు పొందిన తరువాతనే విద్యుత్ కనెక్షన్స్ తీసుకోవాలన్నారు. కనెక్షన్ సమయంలో నాణ్యమైన విద్యుత్ వైర్లు వాడాలని, లేదంటే షార్ట్‌సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. మండపాల భద్రతకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి మండపం వద్ద సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. మండపాల వద్ద నిర్వాహకుల కమిటీ పేర్లు,ఫోన్‌నెంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. మండపాల వద్ద వలంటీర్లు 24గంటల పాటు కనీసం నలుగురు అందుబాటులో ఉండాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో పాటు తగిన సంఖ్యలో వలంటీర్లను నియమించాలన్నారు. మండపాల వద్ద వినాయకుని శోభాయాత్రలో డిజెలు ఏర్పాటు చేయటం పూర్తి నిషేధం ఉంటుందన్నారు. మండపాల వద్ద చిన్న స్పీకర్లను మాత్రమే ఉపయోగించాలని, భక్తి పాటలు మాత్రమే ప్రసారం చేయాలని సూచించారు. పలు అంశాలపై మరిన్ని ముందస్తు సూచనలు పాటించేలా నిర్వాహకులకు తెలియజేయటం జరిగిందని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు శాంతి యుతంగా నిర్వహించటానికి పోలీసుల నిబంధనలు,సూచనలు పాటించాలని జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ గురువయ్యగౌడ్ స్పష్టం చేశారు.

# నాణ్యతే వ్యాపార విజయానికి బాట

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూర్, సెప్టెంబర్ 13,** ప్రభాతవార్త:హోటల్ వ్యాపారంలో నాణ్యత, రుచితో పాటు కస్టమర్ల పట్ల ఆత్మీయత ఎంతో ముఖ్యమని, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ప్రజల నమ్మకాన్ని చూరగొని మంచి పేరు సంపాదించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సీడీ తండా సమీపంలోని ఎన్‌హెచ్ 44 బైపాస్ వద్ద రంజిత్ సింగ్ ఏర్పాటు చేసిన మహి హోటల్ అండ్ రెస్టారెంట్‌ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడ దేవేందర్ యాదవ్ తో పాటు సందర్శించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు రంజిత్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు రంజిత్ సింగ్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడమే తమ ప్రధాన లక్ష్యం.

# మట్టి గణపతులే మహాగణపతులు



సాయి నివాస్ నగర్ కాలనీలో వినాయక మండపాన్ని ప్రారంభిస్తున్న మాజీ కౌన్సిలర్ గూడూరు సబిత అంజనేయులు గౌడ్

**కీసర,సెప్టెంబరు13,ప్రభాతవార్త:** మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గూడూరు సబిత అంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం సాయి నివాస్ నగర్ కాలనీలో వినాయక మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మట్టి విగ్రహల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. వినాయక చవితి అనగానే విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆరాధన మనకు గుర్తుకొస్తుందన్నారు. ఏ పని ప్రారంభించినా ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని వినాయకుడిని ప్రార్దించడం మన సాంప్రదాయమన్నారు. మట్టి విగ్రహాలు పర్యావరణహిత రంగులు సహజ అలంకరణలు ఉపయోగించడం స్దానిక సంస్దలు సూచించే నియంత్రిత నిమజ్జన ప్రదేశాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా జరుపుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గోవింద్, ఉపాధ్యక్షులు రవి, కోశాధికారి శ్రీహరి, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు 3.20 లక్షల విరాళం ప్రకటించిన పల్లె నర్సింగ్ రావు, ప్రేమ్ కుమార్ గౌడ్

**కేశంపేట సెప్టెంబరు 13 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన 19 మంది ఉత్సవ నిర్వాహకులకు మాజీ జెడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు మరియు సర్పంచ్ అభ్యర్థి (కంటెస్టెంట్) ప్రేమ్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి లు కలిసి ..3,20,000 (మూడు లక్షల ఇరవై వేల రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాలను నిష్టతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా యువతను ప్రోత్సహిస్తూ విగ్రహాలను అందజేసిన ప్రేమ్ కుమార్ గౌడ్, ారీ విరాళాన్ని అందజేసిన పల్లె నర్సింగ్ రావు, ప్రేమ్ కుమార్ గౌడ్ లకు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ నిర్వాహకులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.